# అశ్వరత్నం

శ్రీమాన్ కొండమాచార్యులుంగారు గొప్ప శిష్యకోటికి ఆచార్యులు. పల్లె పల్లెలో ఉన్న శిష్యులదగ్గరికి పోయి వారికి పాదతీర్థం ప్రసాదించి సాయుజ్యాన్ని అనుగ్రహించవలసినవారు. ఏటా తప్పనిసరిగా, ఉన్న శిష్యులందరికీ తమ దర్శన భాగ్యాన్ని ప్రసాదించవలసి ఉంటుంది. కాలినడకతో పోవడం అసాధ్యం. శిష్యవర్గం చూచి భరిస్తుందా? ఒక గుర్రాన్ని యిచ్చారు. దాన్ని కాపాడానికి ఒక భృత్యుడు కావాలి. ఎవడు దొరికినా మాసం, రెండు మాసాలుమాత్రం ఆచార్యులవారిని సేవించడంలోనే వానికి సెలవులు పొందక తప్పించుకుపోయేవాడు.

రామప్ప ఎక్కడా బ్రతుకు తెరువు లేక బాధపడుతున్న ఒక బీద తెలగవాళ్ళబ్బాయి – ఎవరూ దిక్కూ తివాచిక లేనివాడు. శ్రీ ఆచార్యులగారికి పనిమనిషి కావాలనివిని వారిదర్శనం చేసుకున్నాడు. ఆచార్యులుగారు అయాచితంగా, తమకు శ్రియఃపతి సాక్షాత్తుగా తానే భృత్యుణ్ణి అనుగ్రహించాడని ఆనందించారు.

'మేము భృత్యులందరికీ పెట్టినట్లు దోరకజ్జాయం. రామాంజపు పొడితో నీకు భోజనం పెడుతూంటాం. మా అశ్వరత్నాన్ని కాపాడడం మాత్రమే నీ పని – అంతే......' ఆచార్యులుగారు అన్నాడు రామప్పతో.

దినం భోజనం జరుగక బాధపడుతున్న రామప్పకు 'దోరకజ్జాయం' 'రామాంజపు పొడితో' భోజనమనేసరికి ఇంకా సంతోషపడ్డాడు – వాడి జన్మలో అంతటి పేరు వినియుండలేదు. సంవత్సరం గడువు పెట్టుకొని యేర్పాటు చేసుకున్నాడు.

పనిలో ప్రవేశించిననాడు ఆచార్యులుగారు భోజనం పెట్టారు. ఆచార్యులుగారే స్వహస్తపాకం చేయడంవల్ల అడుగున కొంచెం మాడింది. ఆ మాడు చెక్కలు భృత్యునికి ప్రసాదించాడు పరిహరించడం మేలుగా ఉండదని. కూరలు కాయలు చేసుకోవడం చేతగాక ఒక్కసారే ఒక పెద్ద రేకుడబ్బానిండా పోసిపెట్టిన కారప్పొడితో తాను భోంచేస్తాడు. అదే పొడి యింత శిష్యునికి పడేశాడు. రామప్పకు ఆకలిగా ఉన్నది. కాని కారప్పొడితో ఆ మాడుచెక్కలు తినలేక 'దోరకజ్జాయం' 'రామాంజపు పొడి' యింకా వడ్డిస్తారని ఎదురుచూస్తూ కూర్చున్నాడు. ఆచార్యులు అడిగారు 'భోంచెయ్యడం లేదే' మని. శిష్యుడు వడ్డించమని కోరాడు – 'దోరకజ్జాయం' 'రామాంజపు పొడి'ని.

అప్పుడు శ్రీ ఆచార్యులుగారు వివరించారు. ఇవిది శ్రీభాష్యకారుల ధర్మంలో ప్రవర్తించేవారు వచించే సాంప్రదాయసిద్ధమైన అభిదలనీ, శ్రీవారి ప్రసాదం అపరిహార్యం అనీ వ్యాఖ్య చేశారు. రామప్పకు గత్యంతరం లేక కళ్లు మూసుకొని ఉదర మహాసాగరంలో పడేశాడు – 'దోరకజ్జాయాన్ని రామాంజపు పొడి'తో.

ఎన్ని రోజులకు అడిగినా శ్రీ ఆచార్యులుగారి వదన సరోజమునుండి వెలువడే వ్యాఖ్యలు, ఉపవ్యాఖ్యలు ఇంతే, ఇవే. రామప్పకు మొదట చేసుకొన్న వాయిదా ప్రకారం సంవత్సరమంతా 'దోరకజ్జాయం' 'రామాంజపు పొడి' భుజిస్తూ ఆచార్యులుంగారి శుశ్రూష చేస్తూ ఉండడం తప్పని సరైంది. పైగా మాటలు పూర్వపు అపునీతమైన భాషలో మాట్లాడగూడదనీ, పవిత్రమైన 'తిరు' శబ్దాన్ని ప్రతిపదం

## పైడిమర్రి వేంకటసుబ్బారావు

ఆదిలో తగిలించి మాట్లాడాలని శ్రీవారి ఆదేశం. తప్పితే నమస్కార ప్రయోగం. సున్నాలపన్నం వల్లెవేయడం – నిజంగా రామప్పకు అదో యమచర అయిపోయింది. బయటపడ్డానికి ఉపాయం ఆలోచిస్తుండేవాడు. ఆరు మాసాలు అతికఠినంగా గడిచాయి, నిత్యం ఒక్కొక్క గ్రామం పయనించడంలో. భృత్యుడు మధ్యన కొన్ని మాసాలు లేని కారణాన పర్యటన చేయకుండా తప్పిపోయిన గ్రామాలన్నీ పవిత్రం చేయాలని ఆచార్యులుగారు అప్పుడే నిర్ణయించుకోవడంవల్ల పర్యటనా కార్యం మరింత యెక్కువయింది మామూలుకన్నా.

పల్లెల్లోనైనా తన భోజనానికి యే శిష్యుని యింట్లోనైనా యేర్పాటు చేయిస్తారేమో అని ఆశించాడు రామప్ప. అపవిత్రులైనవారి భోజనం తిన్నందువల్ల వారు ఎక్కే అశ్వరత్నాన్ని, వారిని సేవించే పవిత్రత రామప్పకు ఉండదనీ, మొదటి వాగ్దానప్రకారం – 'దోరకజ్జాయం' 'రామాంజప్పొడి'తో భోజనం జరుగదనీ ఆచార్యులుగారు అట్లా సమ్మతించలేదు.

పర్యటనలో అడవిప్రాంతములో ఉన్న ఓ గ్రామానికి వెళ్ళారు. ఆచార్యులుగారు గ్రామంలో శిష్యులను పునీతుల చేస్తూ, తిరుపాకం, తిరుసాపాటు చేస్తూఉన్నారు. రామప్పపాలిట ఉన్న తిరు అశ్వరత్నాన్ని కాయడం మిగిలింది. అశ్వరత్నాన్ని కొట్టుకొనిపోయి పరిసరంలో ఉన్న తిప్ప సమీపంలో మేపుతూ కూర్చున్నాడు. యథావిధిగా మూడవయామం కాలేదు, రామప్ప భోజన సమయం రావడానికి. గుర్రాన్ని విడిచి, పైగుడ్డ పరుమకొని ఓ చెట్టుకింద పడుకున్నాడు – కునుకుపట్టింది.

కొంతసమయం తరువాత మేల్కొన్నాడు. అశ్వరత్నం కనబడలేదు. ప్రక్కపొదల్లో నలువైపులా చూచాడు. దూరంగా. ఓ పులి ఆరగిస్తూ ఉంది ఒక గుర్రాన్ని. అది ఆచార్యులగారి అశ్వరత్నమే నని గుర్తించాడు రామప్ప. భయపడ్డాడు ఆచార్యులుగారేమంటారోనని. అయితే ఈ సంగతి 'తిరు' భాషలో ఎల్లా చెప్పడం? బాగా మెదడునంతా మథించి మథించి స్వీయానుభవాలన్నీ యేకరువు పెట్టుకొని తేల్చుకున్నాడు. ఆచార్యులగారి దగ్గరికి పరుగెత్తాడు.

ఆచార్యులుగారు అప్పుడే తీరుబాటుగా, తిరుసాపాటుచేసి తిరుతాంబూలం పుచ్చుకుంటున్నారు. రామప్ప కనబడ్డాడు.

'దోరకజ్జాయం – రామాంజపు పొడి' సిద్ధమైనవి తేరా రామప్పా!' అన్నాడు ఆచార్యులు.

రామప్ప తికమకపడుతూ ఎంతో గొడవతో. 'స్వామీ! తీగల తిరుమాళిగలోని చారల పురుషోత్తములవారు అయ్యగారి అశ్వరత్నాని తిరుకటికూ, తిరుపుటికూ' అన్నాడు.

ఆచార్యులుగారికి అర్థంకాలేదు. 'అశ్వరత్నం ఏమయిందిరా? – నీ తిరుభాష, తిరుగుడు పాడుభాష విడిచి తెలిసేట్టు చెప్పరా?' అని గొడవపెట్టాడు ఆచార్యులు.

'స్వామీ! దోరకజ్జాయం – రామాంజప్పొడి అని తిరుభాషలో చెప్పి, మాడుచెక్కలు కారప్పొడి పడేసి తినమని బాధపెట్టారు – ఏమీ తెలియని మనుష్యుల మోస

(43-వ పేజీ చూడండి)

మీదంతా అన్నము చల్లాడు' అని ఒకటికి రెండుచేసి చెప్పాడు.

'ఏరా నిజమేనా?' అని అడిగాడు అవధాన్లు, మిగిలిన పిల్లలను. అందఱు 'అవునవును' అని సాక్ష్యమిచ్చారు. అందరికీ పిప్పరమెంట్లిస్తుంటాడు రాజు. అందుకనే అందఱు అలా అతని పక్షం పలికేశారు.

"సార్ ! నాటిఫిన్ కారియర్ ఎవరో తీసుకున్నారు సార్; అన్నాల గదిలో పెట్టిందిసార్' అని ఒకమూలనుంచి రఘు అరిచాడు.

'గోపి దగ్గఱ వొకటుంది. అదేనేమో చూడురా' అని గిరీశం అన్నాడు.

రఘు గోపి దగ్గఱకి పోయి,టిఫిన్ కారియర్ చూచి, 'అచ్చంగా నాదే! ఎప్పుడో కొట్టేశాడు సార్!!' అన్నాడు.

గోపికి ఏమి చేయటానికీ తోచ లేదు.

"ఏంరా గోపీ" ఎట్లా వచ్చింది, యిది నీకు? అని కారియర్‌ను చూపిస్తూ అడిగాడు అవధాన్లు.

"మాఅమ్మకొని యిచ్చిందండి" అని అన్నాడు గోపి-వచ్చే ఏడ్పును ఆపుకొంటూ.

'నీదే అయితే అందఱికిమల్లే అన్నాలగదిలో పెట్టుకోకుండా నీ దగ్గఱే నంచిలో యెందుకు పెట్టుకున్నావ్?' అని ఘర్జించాడు అవధాన్లు.

'దొంగిలించింది దగ్గిర పెట్టుకోకపోతే ఎట్లాసార్!' అని తన తెలివితేటలు వెళ్లబెట్టాడు, రఘు. క్లాసంతా గొల్లున నవ్వింది.

"ఎక్కడా పెట్టవద్దు, నీదగ్గఱే పెట్టుకో'మని మాఅమ్మ చెప్పింది సార్" అన్నాడు గోపి.

"వెధవ,దొంగిలించిందికాకుండా, అబద్ధాలు కూడాను" అని విరుచుకబడ్డాడు అవధాన్లు గోపిమీద. గోపి వీపు వాచిపోయింది. దుఃఖం పొంగిపోతోంది ఆచిన్న హృదయంలో.

వెనుక ఎప్పుడో ఒకనాడు గోపితల్లి, రామమ్మ ఒకరూపాయికి తన యింటెడు పనీ చేయనన్నప్పుడు వచ్చిన కోపాన్నంతా యిలా గోపీమీద చూపించి కసి తీర్చుకొన్నాడు అవధాన్లు.

పరీక్షలలో లెక్కలు కాపీ అందించనందుకు రఘు, గిరీశంలకు గోపీమీదవున్న కోపమంతా యీ రోజు తీరింది. బడి వదలగానే అందరూ యితడిని వేలుపెట్టి చూపించి 'దొంగవాడి కొడుకు, దొంగకాక యింకేమవుతాడు!" అని గేలి చేస్తూ వెళ్లిపోయారు.

రఘు గోపి ప్రక్కనుంచి టిఫిన్ కారియర్ వూపుకుంటూ పోతూ, 'లెక్కలు చెప్పవద్దులే, నీవే చేసుకో' అని ఎత్తిపొడిచాడు.

గోపికి పిచ్చి ఎక్కినట్లయింది. కడుపులో కాలుతోంది. ఆకలి కన్నా, అవమానమే ఎక్కువగా హృదయాన్ని దహించి వేస్తోంది. బడిలో వుండలేకపోయాడు. మండే యెండలో యింటి ముఖం పట్టాడు. క్రింద కాళ్లు బొబ్బలెక్కుతున్నాయి. తల మాడిపోతోంది. కాని లక్ష్యం చేయలేదు. హృదయ బాధ ఎక్కువైంది. ఇంటిదాకా తూలుతూ పోయి ఆయాసం వల్ల గుమ్మంలో నిలబడిపోయి 'అమ్మా, వచ్చానే' అని తలుపు తట్టాడు. రామమ్మ కేకవిని ఆశ్చర్యంతో తలుపు తీసింది.

'అమ్మా!' అని ఒక్క కేకతో తల్లి వళ్లో పడిపోయాడు. వళ్లు కాలిపోతోంది. రామమ్మ కేమీ అర్థం కాలేదు. 'ఏరా గోపి, యేం జరిగింది?' అని అడిగింది గోపిని-గోపీ యేమి మాట్లాడలేదు.

కారియర్, పుస్తకాల సంచీ లేనందున యేదో అఘాయిత్యం జరిగివుంటుందని తెల్సుకుంది రామమ్మ.

'ఏమి జరిగింది నాయనా' గోపీ అని నెమ్మదిగా అడిగింది. మూతబడిన కండ్లను అతి ప్రయాసతో తెరిచి.'నామీద పగఅందరూ తీర్చుకున్నారే' అమ్మా అని మాత్రం చెప్ప గలిగాడు గోపి. ★

## అశ్వరత్నం

(31-వ పేజీ తరువాయి)

గించడానికా? మీ తిరుగుడుభావ. మీ గుఱ్ఱం కనబడకపోయేసరికి యీ తిరుభాష వద్దా? మూడు జాములైనా కూడా సుష్టూ లేకుండా మాడుస్తారా! చాలు మీ సేవ - మీ గుఱ్ఱాన్ని ఈ కొండపక్కన పులి చంపి తిన్నది పోండి - చూసుకోండి, నా మాట అబద్ధమైతే'...అని ఆరు నెల్లనుండి మనసులో కుములుతూ ఉన్న సొదంతా కక్కాడు.

పదుగురు శిష్యులు ఆచార్యులు గారికి చెప్పారు, గుఱ్ఱం పోయినందుకు చింత చేయవద్దనీ, వాళ్ళే ఒక గుఱ్ఱాన్ని యిస్తామనీ, భృత్యుడు రామప్ప తిరుభావ తిరుగుడులో పడి, దొరకజ్ఞాయం - రామాంజప్పాడితో తినలేక బాధపడుతున్నందున వాడి భోజనం విషయం శిష్యులకే అప్ప చెప్పితే బాగుంటుందని సలహా యిచ్చారు. శ్రీ ఆచార్యులుగారికి అనుభవసిద్ధంగా రామప్ప వల్ల కలిగిన నీతితో మళ్ళీ భృత్యుణ్ణి ఎవణ్ణీ అట్లాటి తిరుగుడుభావల్లో బంధించి శ్రమపెట్టలేదు. ★